# తాజ్‌కృష్ణలో 'అల్లు' అల్లరి

మేజర్‌న్యూస్, సిటీబ్యూరో : 'స్టార్ విత్ అల్లు' పోటీలలో ఎంపిక చేసిన ఫైనలిస్టులు సినీ నటుడు అల్లు అర్జున్‌తో తాజ్ కృష్ణ హోటల్‌లో సందడి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో 27 మందిని ఫైనల్ చేయగా వారిలో ఏడుగురిని విజేతలుగా ప్రకటించారు. అల్లు అర్జున్ తో కలిసి ఈ ఏడుగురు ఓ మ్యూజిక్ ఆల్బంను పాల్గొననున్నారు. ఎంపికైన వారిలో ఇద్దరు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు అందరినీ అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెప్సికో ఇండియా వైస్ ప్రెసిడెంట్(ఫ్లేవర్) అల్పన టిటస్ పాల్గొన్నారు.

